ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday , June 29, 2006 23:26 hrs IST

# మంగళంపల్లికి 'అభినవ వాగ్గేయకార' బిరుదు

## టాంటెక్స్, ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీల సత్కారం



టెక్సాస్‌లోని డల్లాస్, ఫోర్ట్‌వర్త్‌లో ప్రముఖ సంగీతకారుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ కచేరీ కార్యక్రమంతో ప్రేక్షకులు ముగ్ధులయ్యారు. స్థానిక టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్‌టెక్సాస్ (టాంటెక్స్ ),ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐదువందలమందికి పైగా అతిథులు హాజరయ్యారు. వేదికపైకి మంగళంపల్లిని 'టాంటెక్స్' అధ్యక్షుడు మూర్తి ములుకుట్ల ఆహ్వానం పలికారు.





కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ప్రసాద్ తోటకూర మంగళంపల్లి విశిష్టతను సభికులకు వివరించారు. తెలుగు, తమిళం, కన్నడ,మళయాళం, ఒరియా, మరాఠీ, బెంగాలీ, హిందీ, ఫ్రెంచి ... తదితర భాషలలో కూడా బాలమురళీ కృష్ణ కచేరీలిచ్చిన విధానాన్ని

సభికులకు వెల్లడించారు. లతాంగి, మహతి, మనోరమ, మురళి, ఓంకారి, రోహిణి, పుష్కర గోదావరి... తదితర నూతన రాగాల్ని ఆయన ఆవిష్కరించినట్టు
తోటకూర తెలిపారు. వాగ్గేయకారునికి కావల్సిన అన్నీ లక్షణాలు బాలమురళీకృష్ణలో ఉన్నాయని ఆయన అన్నారు. కర్ణాటక సంగీతానికి ఎనలేని సేవ చేస్తున్న మంగళంపల్లికి టాంటెక్స్, ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీలు సంయుక్తంగా 'అభినవ వాగ్గేయకార' అన్న బిరుదుతో సత్కారం చేస్తున్నాయని ఆయన ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు.





వేదమంత్రాల మధ్య జరిగిన కార్యక్రమంలో మంగళంపల్లి బాలమురళీకృష్ణను ఉభయ సంస్థలు ఘనంగా సన్మానించాయి.